వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఆగస్టు 30, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-

ఎస్సారెస్పీలో పారాల్సింది నీరా.. నెత్తురా?

మతోన్మాదుల మాటలు విని మోసపోతే గోసపడతాం..

ఆత్మగౌరవంతో ఉందాం.. ఢిల్లీ ఏజెంట్లకు గులాములం కావొద్దు

గుజరాత్ గజదొంగలు వస్తున్నారు..

సంక్షేమ పథకాలు, రైతులకు ఉచిత విద్యుత్ బంద్ పెడతారు.. సింగరేణి గనులను కూడా

మోదీ దోస్తులకు కట్టబెట్టే కుట్ర

రాష్ట్రంలో గుజరాత్ దోపిడీగాళ్ల బూట్లు మోసే సన్నాసులు కనబడుతున్నారు

తాను జాతీయ రాజకీయాల్లోకి రావాలని దేశ రైతులు కోరుతున్నారని వెల్లడి

కరీంనగర్:"మోసపోతే.. గోసపడతాం. మనం బాగుపడే సమయంలో గుజరాత్ గజదొంగలు వచ్చి మతం పేరు మీద కొట్లాడాలని రెచ్చగొడుతున్నారు. శ్రీరాంసాగర్ కాలువల్లో స్వచ్ఛమైన నీరు పారాలా? మతకలహాల మంటలు చెలరేగి నెత్తురు పారాలా? ఆత్మగౌరవంతో ఉందాం. ఢిల్లీ ఏజెంట్లకు గులాములం కావొద్దు.." అని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గౌరెడ్డిపేటలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని, పెద్దకల్వలలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ.. బీజేపీ, కేంద్రం తీరుపై నిప్పులు చెరిగారు. ప్రసంగంలోని కీలక అంశాలు ఆయన మాటల్లోనే..

కేంద్రం ప్రజల ఉసురుపోసుకుంటోంది

"గుజరాత్ మోడల్ అని చెప్పి దేశప్రజలను దగా చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఈ రోజు ఏం చేస్తోంది? అడ్డగోలుగా ధరలు పెంచడం, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడం, శ్మశానాల మీద పన్ను, శవాల దహనాలకు పన్ను, పాల మీద, చేనేత ఉత్పత్తుల మీద జీఎస్టీ విధిస్తూ పేద ప్రజల ఉసురు పోసుకుంటోంది. ఎన్‌పీఏల పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుంభకోణాల రూపంలో మేస్తున్న బీజేపీ అవినీతి గద్దలు దేశాన్ని మోసం చేస్తున్నాయి. గాంధీ పుట్టిన రాష్ట్రమైన గుజరాత్‌లో మద్యపాన నిషేధం చేశామని ప్రధాని గొప్పలు చెప్పుకునే చోట కల్తీ మద్యం ఏరులై పారుతోంది. అది తాగి దాదాపు 75 మంది మరణించారు. దీనికి మోదీ సమాధానం చెప్పాలి. తెలంగాణలో ఉన్న మంచి పథకాల్లో ఒక్కటి కూడా ప్రధాని రాష్ట్రమైన గుజరాత్‌లో లేదు. 24 గంటల కరెంటు, రూ.2,000 పింఛన్, పేదలకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలేమీ లేవు. కానీ అక్కడి నుంచి వచ్చే గులాంగాళ్లు, దేశాన్ని దోచే దోపిడీ దొంగలు.. ఆ దొంగల బూట్లు మోసే సన్నాసులు మనకు కనబడుతున్నారు. 60 ఏళ్లు కొట్లాడి సాధించిన తెలంగాణలో ఆత్మగౌరవంతో ఉందామా? లేక ఢిల్లీ నుంచి వచ్చే ఏజెంట్లకు గులాములం అవుదామా? ప్రజలు ఆలోచించుకోవాలి.

తెలివి తక్కువ ప్రధాని..

ప్రధానికి తెలివితేటల్లేవు. ధాన్యం కొనుగోలు చేయాలంటే ఎక్కడ పెట్టుకోవాలంటూ మాట్లాడుతారు. ఈ రోజు అంతర్జాతీయ మార్కెట్లో బియ్యం, నూకలు, గోధుమలకు కొరత ఉంది. కానీ తెలివితక్కువ కేంద్ర ప్రభుత్వం కారణంగా గోధుమలు, బియ్యం కూడా దిగుమతి చేసుకునే దుస్థితి ఏర్పడింది. ముందుచూపు లేక, పాలన చేతగాక, పిచ్చిపిచ్చి విధానాలతో ఆర్థిక స్థితి దిగజార్చి, రూపాయి విలువ పతనం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో దేశప్రతిష్టను దిగజార్చి, పేద కడగండ్లను కళ్లజూస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందో ఆలోచించాలి.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఫెయిల్.. ఇద్దరు మృతి

ఆందోళనకు దిగిన బాధిత కుటుంబాలు.. అండగా కాంగ్రెస్, బిజెపి నేతలు

సాగర్ హైవేపై గంటల తరబడి నిలిచిపోయిన ట్రాఫిక్

రంగారెడ్డి, వార్త మిర్రర్ : కుటుంబ నియంత్రణ ఆపరేషని వికటించి మరణించిన మృతదేహంతో కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రధాన పాటు రహదారిపై బైఠాయించారు . బాధ్యత కుటుంబ సభ్యులతోపాటు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బీజేపీ , కాంగ్రెస్ , నాయకులు , స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున్న ఆందోళన చేశారు . బాధితులు, రాజకీయపక్షాల ఆందోళనతో హైదరాబాద్ వైపు ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి వరకు , సాగర్ వైపు గురునానక్ కాలేజీ వరకు భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది . ఈ ఆందోళన ను విరమించేందుకు చుట్టుపక్కలున్న పోలీసులు మండల కేంద్రానికి చేరుకున్నారు . మృతుల కుటుంబాలకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించమని ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశాయి . దీనితో దిగి వచ్చిన అధికారులు బాధ్యత కుటుంబాలకు 5 లక్షల రూపాయల నష్టపరిహారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళనను విరమించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి,

మాడ్గుల మండలం నర్సయపల్లి గ్రామానికి చెందిన మమత (30) , ఇబ్రహీంపట్నం లింగంపల్లి గ్రామానికి చెందిన మండలం సుష్మ (32) , ఇబ్రహీంపట్నం మండలం సీతారాం పేట్ గ్రామానికి చెందిన మహిళాలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మరణించారు . మరో ఇద్దరు నగరంలోని ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు . వీరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు వివరిస్తున్నారు . వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇరువురు మహిళలు మరణించినట్లు మృతుల కుటుంబాలు , బంధువులు ఆరోపిస్తున్నారు .

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 25 న కుటుంబ నియంత్రణ క్యాంపు నిర్వహించారు . ఈ క్యాంపులో 30 మంది మహిళాలకు ఇద్దరు వైద్యులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు . వాళ్లందరిని ఆపరేషన్ ముగిసిన తర్వాత ఇంటికి పంపించారు . ఇంటికి వెళ్లిన నలుగురికి వాంతులు , విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడటంతో ఇద్దరు ఇబ్రహీంపట్నం , మరో ముగ్గరు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నారు .

విజయ డెయిరీ పాల సేకరణ ధర పెంపు

హైదరాబాద్: విజయ డెయిరీ పాడి రైతులకు ప్రభుత్వం వినాయక చవితికి ముందే శుభవార్త చెప్పింది. ఈ డెయిరీకి పాలు పోసే రైతులకు చెల్లిస్తున్న పాల సేకరణ ధరను పెంచుతున్నట్టు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. గేదె పాలు లీటర్‌కు రూ.46.69 నుంచి రూ.49.40కు, ఆవుపాల ధరను లీటర్‌కు రూ.33.75 నుంచి రూ.38.75కు పెంచుతామని, పెరిగిన ధరలు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు.

'మీకు చేతనైతే నన్ను అరెస్ట్ చేయండి'

బీజేపీకి మమతా బెనర్జీ సవాల్

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని పశ్చిమ బంగాల్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు ప్రస్తుతం ఆ రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేశాయి. ఈ క్రమంలో మీకు చేతనైతే నన్ను అరెస్ట్ చేయండి అంటూ బీజేపీకి సవాల్ విసిరారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. పశువులు స్మగ్లింగ్, స్కూల్ జాబ్స్ స్కామ్ కేసుల్లో టీఎంసీ నేతలు పార్థా ఛటర్జీ, అనుబాత్రా మోండల్ అరెస్టుల నేపథ్యంలో ఈ వ్యాఖ్యల చేశారు.

రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధింపు: జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్: ఏపీకి నెల రోజుల్లో విద్యుత్ బకాయిలు చెల్లించాలంటూ కేంద్రం ఏకపక్షంగా ఆదేశించడం దుర్మార్గమని, కక్షసాధింపు చర్య అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. జాతీయ ప్రభుత్వం వ్యవహరించాల్సిన తీరు ఇది కాదని సోమవారం ఓ ప్రకటనలో విమర్శించారు. "తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టాలని కుట్రలు పన్నుతోంది. విద్యుత్, బకాయిలు, పీపీఏల విషయంలో తెలంగాణకు ఏపీ తీవ్ర నష్టం చేసినా ఎప్పుడూ కేంద్రం జోక్యం చేసుకోలేదు. ఏపీ నుంచి రూ.12,900 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని మొర పెట్టుకున్నా స్పందించలేదు. కానీ ఇప్పుడు ఏకపక్షంగా ఆదేశాలు జారీ చేసింది" అని పేర్కొన్నారు.

'పాలమూరు-రంగారెడ్డి'పై సర్కారు నిర్లక్ష్యం

పాలమూరు నీళ్లపోరు ధర్నాలో వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల

నీళ్ల పోరు ధర్నాలో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల

5లో

వేడెక్కుతున్న ఉప ఎన్నికల వాతావరణం

బిజెపి, టీఆర్ఎస్‌లో పెరిగిన చేరికలు జోరు

బిజెపిలో అన్ని తానై వ్యవహరిస్తున్న రాజగోపాల్ రెడ్డి

టిఆర్ఎస్ గెలుపు బాధ్యతలను గుంటకండ్ల భుజస్కందాలపైనే...

5లో

విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి, ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జీ
9949222450

చిత్ర ప్రదర్శనకు ఎంపికైన వినోద్ చిత్రాలు

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రర్ : సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ మరియు సాలర్జంగ్ మ్యూజియం సంయుక్తంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన 61వ ఫోటోగ్రఫీ కన్వెన్షన్ వర్క్ షాపులో కోరుట్ల పట్టణానికి చెందిన చలిగంటి వినోద్ తీసిన ఛాయాచిత్రాలు సాలర్జంగ్ మ్యూజియంలో ప్రదర్శించుటకు ఎంపికయ్యాయి.ఎంపికైన ఛాయాచిత్రాలు ఆగస్టు 24 నుండి నెల రోజుల పాటు సాలార్ జంగ్ మ్యూజియంలో ప్రదర్శింపబడుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా వందల చిత్రాలు పోటీపడగా వినోద్ తీసిన చిత్రాలతో పాటు 20 చిత్రాలు ప్రదర్శింపబడడం విశేషం.ఈ సందర్భంగా వినోద్ ను సాలర్జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ నాగేందర్ రెడ్డి, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ ఎంసి శేఖర్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.అలాగే ఫోటోగ్రఫీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చలిగంటి వినోద్ ను కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనీల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎక్కల్ దేవి శేఖర్,భారతీ సాహిత్య సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ తదితరులు అభినందించారు

రాజాపూర్ మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి రాజాపూర్ బిజెపి మండల నాయకులు మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రాజాపూర్ మండల పరిధిలో గల వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులు జడ్చర్ల కళాశాలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని కావున వారికోసం రాజాపూర్ మండల్ లో జూనియర్ కళాశాలను మరియు హాస్టల్లో ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే రాజాపూర్ నుండి బస్సు సౌకర్యం కూడా లేదు దాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వనపర్తి నర్సింలు, జిల్లా నాయకులు పల్లె శేఖర్ ,హరికృష్ణ రెడ్డి ,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది

మునుగోడు ప్రజలకు దళితబంధు ఇవ్వాలి

సంస్థాన్, నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని రాచకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశము సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా తొమ్మిది మందితో గ్రామస్థాయిలో కమిటీలను నియమించారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న దళిత బంధు పథకము మునుగోడు నియోజకవర్గం ప్రతి దళిత కుటుంబానికి వర్తింపచేసి దళిత కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు.దళిత బంధు పథకము ఈ ప్రాంతంలో అమలుపరిచినట్లయితే చారిత్రాత్మక నిర్ణయముగా ఉంటుందని హుజురాబాద్ తరహాలోనే ప్రతి కుటుంబానికి ఇవ్వాలని కోరారు పెండింగ్ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,సీనియర్ నాయకులు చెల్లమల్ల నర్సింహారెడ్డి, బుగ్గ నాయక్,కాట్రోత్ రామకోటి, లక్ష్మ,నల్లబోతు యాదగిరి,జమ్మ, రాజి, కేతావత్ అనసూయ, కట్రోతు పద్మ,బొజ్జ,కాట్రోత్ శీను,సభావత్ లచ్చిరాం,మెగావత్ కోమిటీ, మేగవత్ రాందాస్, నల్లబోతు లింగస్వామి, కాట్రోతూ గొట్య, మేగవత్ శివ, కాట్రోతూ లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందుతుంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజపూర్ మండల పరిధిలో కొత్తగా 687 పెన్షన్లు మంజూరు.మండల పరిధిలో 126 కళ్యాణాలక్ష్మి చెక్కులు, 8 మందికి రూ. 9.40 లక్షల %జవీ=ఖీ% చెక్కుల పంపిణీ. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తోడ్పాటుతో నియోజకవర్గ ఎంతగానో అభివృద్ధి చెందుతుంది రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజాపూర్ మండల పరిధిలో ఎంతోమందికి ఆసరా పింఛన్లు ఇచ్చి వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ను మన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మనము ఎన్నడూ మరవకూడదని వారి బాటలోనే నడుస్తూ వారు వెన్నంటే ఉండాలని మనకు ఇటువంటి పథకాలు మరెన్నో అందిస్తారని సర్పంచ్ బచ్చిరెడ్డి అన్నారు అనంతరం వృద్ధుల్లో, ఒంటరి మహిళల్లో ఆత్మగౌరవాన్ని నింపేందుకు సీఎం కేసీఆర్ ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాజపూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలో కొత్తగా మంజూరైన 687 కొత్త అసర పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందచేశారు. తదుపరి పలు గ్రామాలకు చెందిన 126 మందికి మంజూరైన రూ.1.30 కోట్ల విలువైన కళ్యాణాలక్ష్మి చెక్కులను అందచేశారు. అలాగే 8 మందికి సీఎం సహయనిది నుండి మంజూరైన రూ.9.40 లక్షల %జవీ=ఖీ% చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు రాజపూర్ మండల కేంద్రంలో పర్యటనలో బాగంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాజపూర్ నూతన గ్రామ పంచాయతీ

భవనం, మెస్త్రి సంఘ భవనలకు శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన కరెంటు సెక్షన్ ఆఫీస్, పీర్ల మస్జీద్ ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ నెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఈద్గా కమిటీ కి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలో ఆదివారం 28/8/2022 రోజున కోరుట్ల పట్టణంలోని ఈద్గా కమిటీ కొరకు జరిగినటువంటి ఎన్నికలలో అధ్యక్షులుగా ఎం ఎ అస్రార్ మరియు ఉపాధ్యక్షులు ముజఫర్ అహ్మద్ (సజ్జు) ని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అల్ ఫతే యూత్ కోరుట్ల వారి తరఫున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

ప్రకృతి హితం కోసం పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతిని పూజిస్తున్నాం

సంస్థాన్ ముత్యాలమ్మ కాలనీ యువకులు

నారాయణపూర్ వార్త మిర్రర్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మా కాలనీ లో మట్టి గణపతి విగ్రహాన్ని పెట్టాలని తీర్మానం చేసి మట్టి విగ్రహాన్ని నిలబెడుతున్నాము ప్రతి ఒక్కరు కూడా ప్రతి కాలనీలో అందరూ మట్టి విగ్రహాలను పెట్టాలని తీర్మానాలు చేసి పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. సికీలా మెట్ల ప్రభాకర్ గంట రమేష్. శివప్రసాద్ రాంప్రసాద్ మహేందర్.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం

టి పి సి సి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టి పి సి సి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి కోరారు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని నేడు చేపట్టడం జరుగుతుందన్నారు. కావున, ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి, ఉచిత మట్టి ప్రతిమలను పొందాలని జక్కిడి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఉదయం 10 గంటలకు దిల్ సుక్ నగర్, 11 గంటలకు ఎల్బీనగర్ , 12 గంటలకు హయత్ నగర్ లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు , యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలన్నారు.

యువకుడి దుర్మరణం బాధాకరం

మహేశ్వరం బీజేపీ ఇన్చార్జ్ శ్రీరాములు యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : నాదర్ గుల్ ప్రభుత్వ ఉపాధ్యాయులు సిలివేరి సిద్ధప్ప పెద్ద కుమారుడు గోపాలకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కానిస్టేబుల్ పరీక్ష రాసి తిరుగు ప్రయాణంలో గోపాలకృష్ణను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మల్లాపూర్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి నివాళి అర్పించి... కుటుంబ సభ్యులను ఓదార్చారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు. గోపాలకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని... వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు శ్రీరాములు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణేష్ విగ్రహాన్ని తయారు చేసిన చిన్నారులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రానికి చెందిన నీళ్ల శ్రీశైలం గౌడ్ కుమారులు శివమణి, మణివిత్, లు మట్టి గణేష్ ని తయారు చేశారు. పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉంది. పర్యావరణం లో భాగంగా ఈ చిన్నారులు మట్టి గణేష్ ని తయారు చేసి తమ చదువుతున్న స్కూల్లో ఉపాధ్యాయుల చే శభాష్ అనిపించుకున్నారు.

కల్వకుర్తిలో సెప్టెంబర్ 1న పింఛన్ల పంపిణీ

కల్వకుర్తిలోని సి.కే.ఆర్ ఫంక్షన్ హాల్ లో సెప్టెంబర్ 1వ తేదీన కొత్త పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని కల్వకుర్తి ఎంపీడీవో ఆంజనేయులు సోమవారం తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జయపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై, పింఛన్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్, కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి మున్సిపల్ తో పాటు కల్వకుర్తి మండల పరిధిలోని 24 గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు విధిగా నూతనంగా మంజూరైన పింఛ న్ దారులను తీసుకొని కల్వకుర్తిలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ కు తీసుకురావాలని ఆయన సూచించారు. లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు , అధికారులు హాజరవుతారని అన్నారు.

సేవా భారత్ సౌజన్యంతో కిట్స్ పంపిణీ

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 157 మంది విద్యార్థి, విద్యార్థినిలకు అమ్మానాన్న అనాథల పుణ్యక్షేత్రం.సేవా భారత్ వ్యవస్థాపకులు గట్టు శంకర్ చిన్న కుమారుడు దస్వంత్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్ బహుకరించి, అక్కడే పిల్లతో కలిసి కేక్ కట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల భాస్కర్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయుల బృందం వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది సిద్ధిఖ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు జొకీ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న ప్రముఖ న్యాయవాది సిద్ధిఖ్ గుండె పోటు తో మృతి చెందారు విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సిద్ధిఖ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, ఆనంతరం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హఫీజ్ ఉర్ రహెమాన్, దోరెపల్లి రవిందర్, కొంగలి జంగయ్య , హలెప్ సార్ మల్లి షాకీర్ , వార్డు కౌన్సిలర్ లత, ప్రశాంత్ రెడ్డి, చైతన్య చౌహాన్ అల్మాస్ వార్డ్ ప్రెసిడెంట్,వసీమ్ తదితరులు పాల్గొన్నారు

ఈద్గా నూతన కమిటీ కి ఘన సన్మానం

కోరుట్ల ఆగస్టు 29 వార్త మిర్రర్ : పట్టణ ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ అస్రార్, ఉపాధ్యక్షుడిగా ముజఫర్ అలీ సజ్జు ఆదివారం ఎన్నికైన సందర్భంగా మోమిన్ పుర యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పట్టణంలోని మోమిన్ పుర యూత్ ఆధ్వర్యంలో అస్రార్, ముజఫర్ లకు పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అబ్దుల్ రహీం ఏఐఎంఐఎం యూత్ ఐకాన్ ఖాదర్ ,జలీల్ , మోసిన్ ,సోహెల్ ,జీషన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు

బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు ను వైఎస్ఆర్ టిపీ లోకి ఆహ్వానం:

వార్త మిర్రర్ ఆమనగల్: ఆమనగల్ మున్సిపాలిటీ మంగళపల్లి గ్రామం మహిళా నాయకులను బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లను. చీమర్ల అర్జున్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ తెలంగాణ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి మాపై నమ్మకంతో మార్పు కోసం తోడుగా నడిచేందుకు సిద్ధమైన మీ అందరికీ ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చీమర్ల అర్జున్ రెడ్డి గారు కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
Mob : 9393929595, 9393446188

జల్ పల్లి మున్సిపాలిటీలో డెంగ్యూ విజృంభణ

కాలనీల్లో డ్రెయినేజీ, రోడ్లు అస్తవ్యస్తం
తక్షణమే చర్యలు తీసుకోవాలని అందెల శ్రీరాములు డిమాండ్

బాలాపూర్, వార్త మిర్రర్ : జల్ పల్లి మున్సిపాలిటీలో డెంగ్యూ, విషజ్వరాలు విజృంభిస్తున్నా మున్సిపాలిటీ యంత్రాంగం, మంత్రి సబితా ఇంద్రారెడ్డి... ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు విమర్శించారు. ఇవాళ జల్ పల్లి మున్సిపాలిటీ నుంచి అనేక మంది యువకులు టీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం నుంచి బీజేపీలో చేరారు. కౌన్సిలర్ బుడమల యాదగిరి ఆధ్వర్యంలో చేరిన యువకులకు శ్రీరాములు యాదవ్... కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... జల్ పల్లి మున్సిపాలిటీలో ఏ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని మండిపడ్డారు. కనీసం దోమల నివారణకు ఫాగింగ్ చేయటం లేదని మండిపడ్డారు. వర్షాల వల్ల రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారి కనీసం నడిచేందుకు జాగా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు అందెల శ్రీరాములు. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి సబితమ్మ చెబుతున్నా... ఎక్కడ జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీలో అనేక కాలనీలు ముంపునకు గురవుతున్నా... స్థానిక మంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్టించుకోకపోవటం బాధాకరమన్నారు అందెల శ్రీరాములు యాదవ్. ఈకార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన బీజేపీ నాయకులు నరేష్, శంకర్, రాములు సహా కొత్తగా పార్టీలో చేరిన యువకులు పాల్గొన్నారు.

మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భద్రత: సీపీ మహేష్ భగవత్

మృతుల కుటుంబాలకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్కులను అందజేసిన సి పి

వార్త మిర్రర్, మల్కాజ్గిరి: రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పని చేస్తూ అనారోగ్యముతో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులకు రాచకొండ సీపీ మహేశ్ భగవత్ శనివారం సీపీ కార్యాలయంలో భద్రత ఎక్స్ గ్రేషియా మరియు ఇతర బెన్ఫిట్స్ చెక్కులను అందజేశారు. వివరాల్లోకి వెళితే ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తు మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి. పరుశరామ్ భార్య రోజా రమనికి ఏడు లక్షల 98 వేల 160 రూపాయలు, అంబర్ పేట్ ఆర్మేడ్ హెడ్ క్వార్టర్ లో పని చేస్తూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ చిన్నా భార్య నీలమ్మ కు 7 లక్షల 91 వేల 984 రూపాయలు,విడో ఫండ్ పది వేలు, ఫ్లాగ్ ఫండ్ పదివేలు కార్పస్ ఫండ్ 49 వేల ఎనిమిది వందలు రూపాయలు, ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ లో పని చేస్తు మరణించిన ఏఎస్ఐ లక్ష్మీపతి భార్య అండాలుకు 7 లక్షల 96 వేల 220 రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ పదివేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సి పి మాట్లాడుతూ త్వరలోనే మూడు కుటుంబాలకు పెన్షన్ మరియు ఉద్యోగం వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని మినిస్టిరియల్ సిబ్బందిని మహేష్ భగవత్ ఆదేశించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీమతి సి. నర్మద, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రా రెడ్డి, సభ్యులు కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

యాదవులు సమాజ సంపద ఉత్పత్తి సృష్టికర్తలు. వినయ్ యాదవ్ యాదవ యువజన సంఘం నాయకులు.

యాదాద్రి వార్త మిర్రర్. : యాదాద్రి జిల్లా యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వినయ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ వారసులమైన మేము దేశానికి యాదవులు సమాజ సంపద ఉత్పత్తి సృష్టికర్తలు భారత సమాజ అభివృద్ధిలో పశుసంపద తో గ్రామీణ ఆర్థిక ఉత్పత్తి కారకులలో ముందున్న బాటసారులై విశ్వ సుపరి పాలకులై దేశ సమైక్యత సామూహిక సంస్కృతిక రాజకీయ సమగ్ర ఆర్థిక స్వావలంబన పునాదులు వేసిన గొప్పవారు యాదవులు తిరిగి భారత రాజ్యాధికారం మన హక్కుగా ఐక్యతను చాటుదాం ! అన్నారు. వినయ్ యాదవ్ యాదవ సంఘం యువజన నాయకులు.

సుమధుర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు

రామన్నపేట వార్త మిర్రర్: రామన్నపేట మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో సుమధుర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన పలు సామాజిక కార్యక్రమాలకు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్, సిసి కెమెరాలను, పేద విద్యార్థులకు సైకిళ్లను, మట్టి గణపతులను, పాఠశాలకు ప్రింటర్ లను ఎమ్మెల్యే చిరుమర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు,సుమధుర ఫౌండేషన్ వారు, పాల్గొన్నారు

పరామర్శించిన్న జువ్వాడి నర్సింగ్ రావు

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రరూ కోరుట్ల పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు అమరెందర్ తండ్రి కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.వారి వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడ నయీమ్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం .మెట్ పల్లి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి. ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి. మైనారిటీ నాయకులు అబ్దుల్ ఆఫీజ్. బెజ్జరాపు శ్రీనివాస్. యువజన నాయకులు అజాయ్ తదితరులు ఉన్నారు

జిల్లా రైతు ఐక్య వేదిక నూతన అధ్యక్షులుగా నల్ల రమేష్ రెడ్డి ఎన్నిక

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రర్: జిల్లా కేంద్రం లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈ ఎన్నిక జరుగగా ఇబ్రహీంపట్నం మం. కేంద్రానికీ చెందిన నల్ల రమేష్ రెడ్డి, ఉప ఉపాధ్యక్షులుగా మేడిపల్లి మం. పోరుమల్ల గ్రామానికి చెందిన మిట్టపల్లి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ధర్మపురికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి గా వంతడుపుల అంజయ్య మరియు అధ్యక్షులుగా పన్నాల తిరుపతి రెడ్డి లను రైతు ఐక్య వేదిక సభ్యులు ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీకులుగా, అన్నేడి మనోహర్ రెడ్డి, మారు సాయిరెడ్డి, దారిశెట్టి రాజేష్, పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా రైతు సమన్యాయ సమితి అధ్యక్షులు చిట్టీ వెంకట్రావు మరియు సందీప్ రావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది.

బిసి కురుమ సంఘానికి ఐదు లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.

భువనగిరి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన వెంటనే బిసి కురుమ కమిటీ హాల్ కు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది స్లాబ్ వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు" టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్. కురుమ సంఘం నాయకులు పైల శేఖర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

నల్లగొండ పాలమూరు రైతుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్గొండ వార్త మిర్రర్. నల్లగొండ జిల్లా ప్రజలకి రైతాంగానికి నష్టం కలిగించే చర్యలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్పడుతున్నాడని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ఎస్ ఎల్ బి సి కి కేటాయించబడిన నీటిని రద్దు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం నల్లగొండ జిల్లా ప్రజలకు రైతాంగానికి తీవ్ర నష్టం కలగజేస్తుందన్నారు. 1980 లో జరిగిన ఒప్పందం ప్రకారం నల్లగొండ జిల్లా ప్రజలకు ఎస్ఎల్బీసీ ద్వారా 45 టీఎంసీలు కేటాయింపులు జరిగాయన్నారు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎనిమిది ఏళ్లుగా నల్లగొండ జిల్లా రైతన్నకి అన్యాయం చేస్తుందని మండిపడ్డారు ఎస్ఎల్బీసీ ద్వారా నల్లగొండ జిల్లాకు దక్కాల్సిన 45 టీఎంసీల నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 246 ని తెచ్చిందన్నారు నల్లగొండ మహబూబ్నగర్ జిల్లాల ప్రజల మధ్య కెసిఆర్ కొట్లాట పెట్టే ప్రయత్నం చేస్తున్నారు నల్లగొండ జిల్లా మహబూబ్నగర్ జిల్లా ల మధ్య రక్తపాతం జరిగితే దానికి కారణం కేసీఆర్ ఏ ఫ్లోరైడ్ రూపుమాపేసింది మేమే ఉత్తర తెలంగాణలో ఉన్న ప్రాజెక్టుల బాగున్నాయి మా దగ్గర కెనాల్స్ లైనింగ్ పూర్తిగా దెబ్బతిన్నది బాగు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు జీవో నెంబర్ 246ని వెంటనే రద్దు చేయాలని సీఎం కి లేక రాస్తా అవసరమైతే అపాయింట్మెంట్ తీసుకొని కలుస్తా ఎస్ఎల్బిసి కి 30 టీఎంసీలు పాలమూరు రంగారెడ్డికి 40 టీఎంసీలు దిండి ఎత్తిపోతలకు 20 టీఎంసీలు కేటాయించాలి అని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.

కోరుట్ల లో నూతనంగా ఈద్గా కమిటీ ఎన్నిక

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఈద్గా కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి ఇందులో అధ్యక్షునిగా ముగ్గురు పోటీ చేయగా మొహమ్మద్ అస్రార్ కి 70 ఓట్లు సాధించారు నసీర్(ముజ్జు) 15 ఓట్లు సాధించారు మహమ్మద్ నయీం మూడు ఓట్లు సాధించారు ఈ విధంగా అస్రార్ 52 ఓట్లతో ఆదిక్యంతో గెలుపొందినట్లు ఉపాధ్యక్షునిగా ఇద్దరు పోటీ చేయగా ముజఫర్ అహ్మద్ సజ్జు 65 ఓట్లు పొందారు మొహమ్మద్ సలావుద్దీన్ 19 ఓట్లు పొంది నారు ఈ విధంగా ముజఫర్ అలీ సజ్జును ఉపాధ్యక్షుడిగా నియమించుతూ ఎన్నికల అధికారి రిటైర్డ్ ఎంఆర్ఓ అబ్దుల్లా అజీజ్ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నయీమ్, పత్రాలను అందించారు కోరుట్ల కు సంబంధించిన 33 మస్జీద్ ల సభ్యులు మసీదుకు మూడు చొప్పున ఓట్లు వేసి ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షుడు ఎన్నుకున్నారు ఎలక్షన్ అధికారులు తెలయజేశారు.



ఆసుపత్రిలో టిఆర్ఎస్ నేతను పరామర్శించిన తీగల

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30 వ డివిజన్ కార్పొరేటర్ ప్రమీల భర్త, %ఒ=నా% పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి ముదిరాజ్ గత రెండు రోజుల క్రితం మెదడు సంబంధిత వ్యాధితో మలక్ పేట్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలిసి మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణా రెడ్డి ఆయన్ని పరామర్శించారు. మలక్ పేట్ యశోద హాస్పిటల్ లో యాదగిరి ముదిరాజ్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. హాస్పిటల్లో అతనికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే యాదగిరి ముదిరాజ్ కోలుకొని బయటికి వస్తాడని డాక్టర్లు తెలియజేయడం జరిగిందని తీగల కృష్ణారెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. తీగల కృష్ణారెడ్డి వెంట మహేశ్వరం నియోజకవర్గం టి ఆర్ ఎస్ జెనరల్ సెక్రెటరీ బేర బాలకిషన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సరూర్ నగర్ డివిజన్ టి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు ఆకుల అరవింద్ కుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బొబ్బిలి కిరణ్ గౌడ్ రాచ్చులూర్ మాజీ సర్పంచ్ సదానంద గౌడ్ తదితరులు ఉన్నారు..

క్రీడల తో స్నేహభావం,మానసిక ఉల్లాసం

గురుకులాల్లో నాణ్యమైన విద్య ఎమ్మేల్యే డా.సంజయ్

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 29 వార్త మిర్రర్: హాకీ క్రీడా కారుడు మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణ ఖిలా లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాటశాల అధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్.అనంతరం మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాటశాల లో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మేల్యే పాటశాలలో భోజనం,ఇతర సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు బీసీ ఎస్సీ మైనార్టీ గిరిజన విద్యార్థులు కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య బోధన భోజన వసతి కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మంది ముస్లిం మైనార్టీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నేడు జగిత్యాల ప్రముఖ కట్టడం కిలాలో క్రీడా పోటీలు ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అనుమతితో ఏలాంటి నష్టం వాటిల్లకుండా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈరోజు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలతో కలిసి అల్పాహారం చేయడం జరిగిందని భోజన సౌకర్యం బాగుందని బీద మధ్యతరగతి కుటుంబాల కంటే నాణ్యమైన భోజనం ఇక్కడ విద్యార్థులు పొందుతున్నారు అని ఆ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపై లక్ష కుపైగా ఖర్చు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేందర్,మైనార్టీ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్.కుస్రు హాజారీ, ఇతేమద్ద్,కమాల్,జావేద్,పట్వారీ ముజాహిద్,గౌస్, నాహిద్, మోహన్, గంగాధర్, పాటశాలపిఈటిలు, వార్డెన్లు, అధ్యాపకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల అడ్మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

ధర్మపురి:ఆగస్టు29 వార్త మిర్రర్ ధర్మపురి పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టిఎంఆర్ జెసి ప్రిన్సిపాల్ సంజీదబాను తెలిపారు 2022- 23 విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో సీఈసి 40 సీట్లు హెచ్ఈసి 40 సీట్లు ఉన్నాయని,ఇందులో మైనార్టీలకు 30 సీట్లు, ఇతర వర్గాల వారికి 10 సీట్లు కలవని అన్నారు మైనార్టీలకు సీఈసి10 సీట్లు హెచ్ఈసిలో 20 సీట్లు సీఈసీలో ఎస్టీ 2సీట్లు క్రిస్టియన్ 1సిటు హెచ్ఈసి క్రిస్టియన్ 2 సీట్లు, ఓసి1సీటు షిక్కు బౌద్ధ జైన పార్శి 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని అడ్మిషన్ల వివరాలు కొరకు 7207998950 సంప్రదించగలరని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలిపారు కాలేజి మొదలైన మొదటి సంవత్సరంలోనే 2 స్టేట్ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు

బైపాస్ రోడ్ అబివృద్ధి పనుల గూర్చి అధికారుల తో కలిసి పర్యటించిన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 29 వార్త మిర్రర్ : జగిత్యాల పట్టణంలో బైపాస్ రోడ్ గుంతలు గా మారి డామేజ్ పనులు త్వరగా మొదలు పెట్టాలని, ఈరోజు అధికారులు నాయకులతో కలిసి బైపాస్ రోడ్డు లో పర్యటించిన మున్సిపల్ ఛైర్పర్సన్ త్వరగా పనులు ప్రారంభించాలి అని అధికారులని ఆదేశించినారు.వీరి వెంట టీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు నాయకులు ఓరుగంటి.రమణారావు,కౌన్సిలర్స్ గుగ్గిల హరీష్,అల్లే గంగ సాగర్,నాయకులు సిరికొండ సింగరావ్,వొల్లెపు మోగిలి,కొలగని సత్యం, డీ ఈ రాజేశ్వర్, ఏఈ అనిల్, తదితరులు పాల్గొన్నారు

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ ఆమనగల్: ఈరోజు ఆమనగల్ మున్సిపాలిటీలో ఆదర్శనగర్ కాలనీ చెందిన మంగలి వాణి గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం నాగిళ్ల జగన్ గారి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నగారు కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగిళ్ల జగన్ ఎండి అంజాత్ ఖాన్ బైకని శివ సురేష్ గుండె చక్రవర్తి బూరుగుపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

వడ్డేపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామకం

వార్త మిర్రర్ జవహర్ నగర్ ఆగస్టు,29 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ మేడ్చల్ మల్కాజిగిరి. ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ నగర్, బాబు జగ్జీవన్ రావ్ కమిటీ హాల్ లో నూతన కమిటీ నియామకం చేశారు, నూతన అధ్యక్షులుగా గుగ్గిళ్ళ శివకుమార్. కోశాధికారిగా. పాలపర్తి రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా. వడ్డేపల్లి శివకుమార్ మాదిగ మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలను.గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీల ప్రక్రియలో భాగంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ పక్షాన పెద్ద ఎత్తున మాదిగ యువతి యువకులు. విద్యార్థిని విద్యార్థులు భాగస్వాములై ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ పోరులో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అధికార ప్రతినిధులుగా. రాజేష్. గోపి. ప్రధాన కార్యదర్శి సాయి నిఖిల్. నూతన కమిటీ నియామకం కోసం సహాయ సహకారాలు అందించిన. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. కోయడ వెంకటేష్. మేడ స్వామి. గండి శీనులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ .నరేందర్. గోపాల్. మహేందర్ .అరుణ్ .యుగంధర్. సురేష్ .రాజు. వేణు. నాయకులు పాల్గొన్నారు

ఆసరా పింఛన్లు పంపిణీ చేసినజుక్కల్ ఎమ్మెల్యే

వార్త మిర్రర్ పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు ఆసరా పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లను జూకల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్నలను పొందుతున్నారని ఆయన అన్నారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలలో 15%శీ%6 మందికి నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ విజయ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రతాపరెడ్డి, మండల రైతు బంధు సమన్వయకర్త దేవేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి, టిఆర్ఎస్ యువ నాయకులు జే. నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్, పిట్లం, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మంచి శశిధర్, టిఆర్ఎస్ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల పట్టంలో గౌతమ్ మోడల్ స్కూల్ అధ్వర్యలో జాతీయ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ వేడుకలు

ఆగస్ట్ 29 ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రర్: కోరుట్ల పట్టణంలో గౌతమ్ మోడల్ పాఠశాలలో ధ్యాన్ చంద్ జయంతిని ఘనంగా నిర్వించడం జరిగింది. హాకీ మాంత్రికుడైన ధ్యాన్ చంద్ జీవితాన్ని గురించి, అతను సాధించిన విజయం గురించి ప్రధనో పాధ్యాయురలు విద్యార్థులకు వివరించడం జరిగింది. జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా మా పాఠశాల్లో విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు క్రీడల పట్ల ప్రిన్సిపాల్ లక్ష్మీ మేడం , పి ఈ టి ప్రవీణ్ ,కరాటే ఫౌండర్ అండ్ కోచ్ అల్లే రమేష్ అవగాహన కల్పిస్తూ భారత దేశంలోని ప్రతి క్రీడాకారుడు ధాన్య చంద్ ఆదర్శంగా తీస్కొని ఒలింపిక్ కామన్ వెల్త్ గేమ్స్ కి అర్హత సాధించే విధంగా సాధన చేయాలని అనడం జరిగింది. క్రీడల వలన మానసిక శారీరక సామర్థ్యం పెరుగతుందని విద్యార్థులు కూడ క్రీడలో పాల్గొని జాతీయ స్థాయిలో రాణించగలరని కొరనైనది.ఈ జయంతి వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి మేడమ్, పి ఈ టి ప్రవీణ్ , ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ కోచ్ కరాటే మాస్టర్ అల్లే రమేష్ రాజు మహేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గన్నారుజాతీయ క్రీడ సందర్భంగా గౌతమ్ మోడల్ స్కూల్లో పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు నాంతాబాద్ రాకేష్ మరియు మహేందర్ విద్యార్థులకు పండ్ల పంపిణి చేయడం జరిగింది.

ఆపదలలో ఆదుకుంటున్నా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

వార్త మిర్రర్ చుక్కాపూర్: చుక్కాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన. జనీగల ఈదయ్య గారి దిశకర్మ సందర్భంగా నేడు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మృతుని కుటుంబ. సభ్యులను పరిమర్శించారు మృతుడి భార్య మల్లమ్మకు మూడు వేల రూపాయలు అందించడం జరిగింది అలాగే గత కొన్ని రోజుల క్రితం మరణించిన నక్క జంగయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి అతని భార్య లింగమ్మకు మూడు వేల రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బుచ్చి బాబు గారు మరియు మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య ఏమి రెడ్డి రంగారెడ్డి గ్రామ ఉపసర్పంచి జక్కు శ్రీనివాస్ రెడ్డి కడారి పర్వతాలు కోడి గంటి నరసింహ గోసుల మల్లయ్య గోసుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్నవారికి కొండంత భరోసా పాపిశెట్టి రాము గారు

వార్త మిర్రర్ ఆమనగల్: ఈరోజు ఆమనగల్లు మున్సిపాలిటీలో మంగలి శేఖర్ గారి భార్య మంగలి వాణి గారు మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము గారు వాణి గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు తన వంతుగా 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బైకాని శివ యాదయ్య గణేష్ బైకని రమేష్ యాదగిరి బైకని శేఖర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న. కేంద్ర మంత్రివర్యులు

దేవుసింహ్ చౌహాన్

యాదాద్రి వార్త మిర్రర్.: యాదాద్రిలో పర్యటించి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రాజంపేట మండలం రఘునాథపూర్ గ్రామంలో పద్మశాలి సదస్సులో ఆలేరులో ఏఎన్ఆర్ గార్డెన్లో పార్లమెంటు స్థాయి బిజెపి మోర్చా నాయకులతో సమావేశం జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొన్నారు

ప్లాస్టిక్ కవర్లు నిషేధం వలన పర్యావరణాన్ని కాపాడవచ్చు: సీపీ మహేష్ భగవత్

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి: పర్య వరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల కలిగే నష్టాల గురించి సిజిఐ, నిర్మల్, ఆర్ కే ఎస్ సి నుండి 70 మంది వాలంటరీ లు నేరేడ్మెట్ పరిధిలోని మధురానగర్ కాలనీలో పర్యటించి ముప్పై ఆరు కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాల గురించి కాలనీ వాసులకు వివరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో నివసించే ప్రజలు, దుకాణదారులు ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ వాడి పడేయడం వల్ల అవి భూమి లోకి వెళ్లి భూగర్భాన్ని కలుషితం చేస్తాయని, జంతువులు వాటిని తినడం వలన మృత్యువాత పడతాయని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధం పై పాదయాత్ర నిర్వహించి ప్రజలకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కవితా నటరాజన్, నిర్మాణ్ ఫౌండర్ మయూర్ పట్నాల, డాక్టర్ రాజేష్, మనోహర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సావిత్రి చీఫ్ కోఆర్డినేటర్, సిబ్బంది మరియు వాలంటీర్లు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

వేడెక్కుతున్న ఉప ఎన్నికల వాతావరణం

బిజెపి, టీఆర్ఎస్‌లో పెరిగిన చేరికలు జోరు

బిజెపిలో అన్ని తానై వ్యవహరిస్తున్న రాజగోపాల్ రెడ్డి

టిఆర్ఎస్ గెలుపు బాధ్యతలను గుంటకండ్ల భుజస్కందాలపైనే...

ఉప్పల వెంకటేష్ - నెట్ వర్క్ ఇంచార్జ్

మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల వేడి పెరుగుతోంది. ఈ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు సవాలుగా మారింది. అమిత్‌షా సభ జరిగిన మరుసటి రోజు నుంచే రాజగోపాల్‌రెడ్డి రోజుకో మండలంలో తిరుగుతూ బీజేపీలోకి చేరికల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలాల వారీగా సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డే కావడంతో ఆయనే స్వయంగా పర్యవేక్షణ చేస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు.

టీఆర్ఎస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించకపోవడంతో మంత్రి జగదీష్‌రెడ్డి అన్నీ తానై నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని వెంట పెట్టుకొని సమావేశాలు, సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేటాయించిన మండలాల్లోని గ్రామాల్లో రెండు రోజులకు ఒకసారి సమావేశాలు జరిగేలా చూస్తున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేస్తున్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో టీఆర్ఎస్, బీజేపీలు మునుగోడులో మకాం వేశాయి. ఆయా పార్టీల నాయకులు స్థానికంగా ఉన్న నివాస గృహాలను అద్దెకు తీసుకొని అక్కడి నుంచే నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజీపీ బహిరంగ సభకు ముందే స్థానికంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. టీఆర్ఎస్ ఇటీవల ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పార్టీ కార్యాలయం ప్రత్యేకంగా ఉన్నా.. దీనిని అదనంగా తీసుకున్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గంలో నిత్యం పర్యటిస్తూ చేరికలను వేగంగా కొనసాగిస్తున్నారు.

పోటాపోటీగా సమావేశాలు..

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మంత్రి జగదీష్‌రెడ్డి పోటాపోటీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడులో సమావేశం నిర్వహించారు. దీనికి స్థానిక నేతలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఆయన నేతృత్వంలో పెద్ద ఎత్తున చేరికలు కొనసాగాయి. దీంతో అధికార పార్టీ అప్రమత్తమైంది. ఆగమేఘాల మీద మునుగోడులోనే స్థానిక నేతలు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఇందులో మంత్రి జగదీష్‌రెడ్డి గ్రామాల వారీగా పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఏ గ్రామంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు.. మహిళలు, పురుషులు ఎంత మంది? అందులో కులాల వారీ ఓట్లు ఎన్ని.. ఎక్కువ ఓట్లు ఏ గ్రామంలో ఏ కులం వారికి ఉన్నాయి.. వాటిల్లో టీఆర్ఎస్‌కు ఎన్ని ఓట్లు వస్తాయి.. మిగతా ఓట్లు టీఆర్ఎస్‌కు రావాలంటే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాలపై సమీక్షించారు.

దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది

పేద ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం.. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ ఆగస్టు 29 వార్త మిర్రర్ ప్రతినిధి సోమవారం హుజూర్నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో హుజూర్నగర్ మండల కేంద్రానికి చెందిన 947 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల గుర్తింపు కార్డుల ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, 25 కోట్ల రూపాయల తో హుజూర్నగర్ అభివృద్ధి పనులకు కృషి చేశాం... అయ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి పోటీ అంటే అభివృద్ధి లో పోటీ పాడదం అంతేగానీ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు మేము చాలా దూరంగా ఉంటాం... నియోజక వర్గానికి అన్ని రకాలు గా అభివృద్ధి చేస్తాను...నేను ప్రతి ఒక్కరితో కుటుంబ సభ్యుడు గా ఉంటాను.. కెసిఆర్ విజ్ఞప్తి మేరకు పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని కోరుతున్నాను... ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. అనంతరం ఆసరా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులతో కలిసి ముచ్చటించి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, టిఆర్ఎస్ పార్టీకి మీ నిండు ఆశీర్వాదం ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సైదిరెడ్డి ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

అర్హులందరికీ ఆసరా పింఛన్లు : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్నగర్ ఆగస్టు 29 వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో 46 లక్షల మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు తదితర వర్గాల వారికి పెన్షన్ ఇస్తున్న ఘనత సిఎం కెసిఆర్ ది అని లిహుజూర్నగర్ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎంబిఆర్ ఫంక్షన్ హాల్లో గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన 2063 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల గుర్తింపు కార్డుల ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, 25 కోట్ల రూపాయల తో హుజూర్నగర్ అభివృద్ధి పనులకు కృషి చేశాం... కెసిఆర్ విజ్ఞప్తి మేరకు పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని కోరుతున్నాను... ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. అనంతరం ఆసరా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులతో కలిసి ముచ్చటించి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, టిఆర్ఎస్ పార్టీకి మీ నిండు ఆశీర్వాదం ఉండాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండం సుజాత శ్రీనివాస్ గౌడ్ హుజూర్నగర్ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఎంపీటీసీ స్వప్న ..ఎంపీటీసీలు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచులు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

టిడిపి నేత ఐలయ్య యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నిక లో పోటీపడి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి .తాజా మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎందుకు శ్రద్ధ చూపలేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ ప్రశ్నించారు.. నియోజవర్గంలో అనేక సమస్యలున్న వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యారని విమర్శించారు. వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. చర్లగూడెం కిష్టరాయన్ పల్లి ప్రాజెక్టుని రెండున్నర సంవత్సరంలో పూర్తి చేస్తానని చెప్పి ఏడు సంవత్సరాలు దాటిన కనీసం భూ నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు. నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు రాచకొండ అభివృద్ధి భూ సమస్యలు.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు ఎన్నో ఉన్నాయని వాటి అమలుకు నేటికీ నోచుకోలేదన్నారు రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని కనీసం మరమ్మతు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు.. వీటిపై ఏనాడు మాట్లాడని పోరాటం చేయని నాయకులు ఈరోజు పోటీపడి అవినీతి అక్రమాలతో సంపాదించిన డబ్బుతో ఇతర పార్టీ నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటున్నారని అదే అభివృద్ధి విషయంలో ఎందుకు పోటీ పడలేదని ప్రజలు నిలదీయలిని కోరారు. భూ సమస్యలు తో పాటు అనేక రైతు సమస్యలపై రాష్ట్ర రైతులు తోని ఎందుకు చర్చి చర్చించడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ హామీ మేరకు రైతు పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ సభ్యత నమోదు ను పూర్తి చేస్తూ సంస్థగతంగా పార్టీ నిర్మాణం చేసుకుంటూ ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ పై సరియైన సమయంలో అధిష్టానం నిర్ణయం .తీసుకుంటుంది అన్నారు.ఈసమావేశంలో %దీజ% సెల్ రాష్ట్ర కార్యదర్శి పగడాల లింగయ్య. తెలుగు యువత పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ముద్దం శ్రీనివాస్.. సీనియర్ నాయకులు పుప్పాల యాదయ్య. బూరెల మల్లేష్. దేవరకొండ సత్తయ్య. తదితులున్నారు.

రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధింపు

నిరంతర విద్యుత్ సరఫరాను ఓర్వలేకనే కుట్ర: జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్: ఏపీకి నెల రోజుల్లో విద్యుత్ బకాయిలు చెల్లించాలంటూ కేంద్రం ఏకపక్షంగా ఆదేశించడం దుర్మార్గమని, కక్షసాధింపు చర్య అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. జాతీయ ప్రభుత్వం వ్యవహరించాల్సిన తీరు ఇది కాదని సోమవారం ఓ ప్రకటనలో విమర్శించారు. "తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టాలని కుట్రలు పన్నుతోంది. విద్యుత్, బకాయిలు, పీపీఏల విషయంలో తెలంగాణకు ఏపీ తీవ్ర నష్టం చేసినా ఎప్పుడూ కేంద్రం జోక్యం చేసుకోలేదు. ఏపీ నుంచి రూ.12,900 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని మొర పెట్టుకున్నా స్పందించలేదు. కానీ ఇప్పుడు ఏకపక్షంగా ఆదేశాలు జారీ చేసింది" అని పేర్కొన్నారు. గుజరాత్ సహా అన్నిరాష్ట్రాల్లో విద్యుత్ సంక్షోభం నెలకొని ఉందని, ఎడాపెడా విద్యుత్ కోతలు విధిస్తున్నారని.. కానీ తెలంగాణలో కేసీఆర్ సర్కారు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుండటం కేంద్రానికి కంటగింపుగా మారిందని ఆరోపించారు.

సైబర్ నేరాల్లో టాప్‌ప్లేస్

తేడా తెలియని మూరు?లు వాళ్లు. నీ లెక్క తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జయశంకర్ లాంటివారిని కాలితో తన్నే రకం నేను కాదు. నీకు గురువు పట్ల కూడా సంస్కారం లేదు'అని అన్నారు. 'పోలీసు బందోబస్తు లేకుండా కేసీఆర్ పాదయాత్ర చేస్తే.. నేను పాదయాత్ర బంద్ చేస్తా. 4వ విడత ప్రజాసంగ్రామ యాత్ర 12న ప్రారంభిస్తున్నా. కేసీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారో చెప్పాలి'అని సంజయ్ సవాల్ విసిరారు.

విజయ డెయిరీ పాల సేకరణ ధర పెంపు

హైదరాబాద్: విజయ డెయిరీ పాడి రైతులకు ప్రభుత్వం వినాయక చవితికి ముందే శుభవార్త చెప్పింది. ఈ డెయిరీకి పాలు పోసే రైతులకు చెల్లిస్తున్న పాల సేకరణ ధరను పెంచుతున్నట్టు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. గేదె పాలు లీటర్‌కు రూ.46.69 నుంచి రూ.49.40కు, ఆవుపాల ధరను లీటర్‌కు రూ.33.75 నుంచి రూ.38.75కు పెంచుతామని, పెరిగిన ధరలు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు.

'మీకు చేతనైతే నన్ను అరెస్ట్ చేయండి'

బీజేపీకి మమతా బెనర్జీ సవాల్

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని పశ్చిమ బంగాల్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు ప్రస్తుతం ఆ రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేశాయి. ఈ క్రమంలో మీకు చేతనైతే నన్ను అరెస్ట్ చేయండి అంటూ బీజేపీకి సవాల్ విసిరారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. పశువులు స్మగ్లింగ్, స్కూల్ జాబ్స్ స్కామ్ కేసుల్లో టీఎంసీ నేతలు పార్థా ఛటర్జీ, అనుబాత్రా మోండల్ అరెస్టుల నేపథ్యంలో ఈ వ్యాఖ్యల చేశారు.

'పాలమూరు రంగారెడ్డి'పై సర్కారు నిర్లక్ష్యం

పాలమూరు నీళ్లపోరు ధర్నాలో వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల

నీళ్ల పోరు ధర్నాలో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల

కొల్లాపూర్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. పాలమూరు జిల్లాకు సీఎం కేసీఆర్ చేసింది శూన్యం అని ఆమె ధ్వజమెత్తారు. షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర సోమ వారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో కొనసాగింది. ఆమె నార్లాపూర్ రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ చానల్ వద్ద పాలమూరు నీళ్ల పోరు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మాట్లాడుతూ 'కేసీఆర్‌కు పాలమూరు జిల్లాపై ప్రేమ లేదు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే మొదలుపెట్టారు కదా! రాష్ట్రం వచ్చాక వలసల జిల్లా పాలమూరుపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నా, ఇప్పటివరకు చేసిందేమీ లేదు. ప్రాజెక్టు పనులపై 15 రోజులకు ఒకసారి సమీక్ష అన్నారు. ఇక్కడే కుర్చీ వేసుకుని కూర్చుంటా. దగ్గరుండి ప్రాజెక్టు కట్టిస్తా అన్నారు. ఆయన మాటలు కోటలు దాటుతాయి. పనులు మాత్రం గడప దాటవు' అని ఎద్దేవా చేశారు. బీజేపీతో రాసుకు, పూసుకు తిరిగి ప్రాజెక్టుకు అనుమతులు ఎందుకు తెచ్చుకోలేకపోయారని ప్రశ్నించారు. ధర్నా ప్రాంతంలో షర్మిల మొక్కలు నాటారు.

శ్రీ చైతన్య హైస్కూల్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

జవహర్ నగర్ వార్త మిర్రర్ ఆగస్టు,29 : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దమ్మాయిగూడా మున్సిపల్ లోని శ్రీ చైతన్య హై స్కూల్ లో ఎంతో అట్టాహాసంగా సోమవారం నిర్వహించారు. స్కూల్ లో పిల్లల మార్చ్ ఫాస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలను స్కూల్ ఏజీఎం కృష్ణ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిక లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లారావు రాము శ్రీకాంత్ నాగేష్ దినాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల నుండే జైత్రయాత్ర ప్రారంభం కావాలి ఏఐసిసి కార్యదర్శి

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 29 వార్త మిర్రర్ :జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో భారీ మెజారిటీ తో గెలిపించే లా కృషి చేయాలనీ ,జగిత్యాల నుండే జైత్ర యాత్ర ప్రారంభించాలని ఏ ఐ సి సి కార్యదర్శి రోహిత్ చౌదరి పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రతి నిరుపేద అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలన్నారు.బిజెపి టిఆర్ఎస్ పాలనలో దేశం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ పాలనలో పరిశ్రమలని అమ్మకానికి పెట్టడంతో పాటు నిత్య అవసరలపై సైతం జిఎస్టి వేసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. 2023 లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఇందుకోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. జగిత్యాల నుండే సాధారణ ఎన్నికల్లో జైత్రయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అనంతరం వివిధ మండలాల నాయకులు మాట్లాడుతూ పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తారన్నారు .40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ నాయకులు కార్యకర్తలకు భరోసా ఇస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఢిల్లీలో ప్రముఖ స్థానం ఇవ్వాలన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.టిఆర్ఎస్ పార్టీకి అధికార దాహం తప్ప ప్రజల బాగోగులు

పట్టించుకోవడంలేదని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన పథకాలను నిర్వీర్యం చేసి ఓట్ల కోసమే పథకాలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , మాజీ ఎంపి మధు యాష్కీ ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

డ్రైనేజీలో పసికందు మృతదేహం లభ్యం

కోరుట్ల ఆగస్ట్ 29 వార్త మిర్రర్: కోరుట్ల మండలం జోగినిపల్లి గ్రామ శివారులోని డ్రైనేజీలో గుర్తు తెలియని పసి కందు మృతదేహం సోమవారం లభ్యం అయ్యింది.పసికందు సుమారు నాలుగు రోజుల క్రితం జన్మించి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. మృతదేహాన్ని కుక్కలు డ్రైనేజీ నుంచి పైకి తీసుకురావడంతో గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.కోరుట్ల సిఐ రాజశేఖర్ రాజు ,ఎస్సై సతీష్ సంఘటన స్థానానికి వెళ్లి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

కథలాపూర్ ప్రభుత్వ బడిలో నిర్లక్ష్యం త్రాగడానికి వంట చేయడానికి మురికి నీరు

కథలాపూర్ ఆగస్ట్ 29 వార్త మిర్రర్ : జగిత్యాల జిల్లా కథలాపూర్ ప్రభుత్వ పాఠశాల నందు కనీస వసతులైన మరుగుదొడ్లు ,త్రాగడానికి మంచినీరు ,కూర్చోవడానికి కనీసం బల్లలు ,కుర్చీలు లేవు. గమనిస్తే కిటికీలకు తలుపులు కూడా లేవు.అలాగే నీళ్ల ట్యాంక్ లో చెత్త చెదారం , ఉసుకే నిండిన నీళ్ల తోనే పిల్లలకు తాగడానికి ,వంటకు ఈ నీళ్లనే ఉపయోగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు జ్వరాలు రావడం వల్ల ఇలాంటి నీళ్లతో వండితే రావా అని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుని పిల్లలను రోగాల భారీ నుండి కాపాడాలని వేడుకుంటున్నారు

పేద కుటుంబాలకు నిరంతరం అండగా కంచర్ల కృష్ణా రెడ్డి

చిన్నారిని ఆశీర్వదించిన కంచర్ల

మునుగోడు మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన

మునుగోడు వార్త మిర్రర్ : మునుగోడు మండలంలోని పలివెల గ్రామానికి చెందిన బత్తుల అంజమ్మ మరణించగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచెర్ల కృష్ణా రెడ్డి వారి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10,000/-ఆర్థిక సహాయం అందజేసినారు.అనంతరం కంచర్ల యువసేన మునుగోడు మండల అధ్యక్షులు బోయపర్తి సైదులు గారి కుమార్తె నిత్యశ్రీ పుట్టిన రోజు వేడుకలు హాజరై చిన్నారిని ఆశీర్వదించినారు.ఈ కార్యా క్రమంలో టిఆర్ఎస్ నాయకులు భవనం శ్రీనివాస్ రెడ్డి,దాడి శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఇంద్ర సేనా రెడ్డి %u=ూ.% నాయకులు రమేష్ ,బల్వూరి నర్సింహ మరియు తదితరులు పాల్గొన్నారు

అధికార పార్టీలో అవమానంతోనే బీజేపీ లో చేరా..

-రాచకొండ గిరి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్: మండల కేంద్రానికి చెందిన రాచకొండ గిరి మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సదనకై అహర్నిశలు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి మునుగోడులో పార్టీ అభివృద్ధి కి అభ్యర్థి గెలుపు కోసం ఎంతో కృషి చేశాను.అలాంటి అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన కారణంగా టిఆర్ఎస్ పార్టీ లో కొందరు స్వార్థ రాజకీయాలు చేస్తూ ప్రతి కార్యక్రమంలో చురుగ పాల్గొంటున్న సరైన గుర్తింపు లేకుండా కొందరు టిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్నారని అన్నారు.కావున కోమటిరెడ్డి రాజపాల్ రెడ్డి ఇటీవల తన శాసన సభ్యత్వానికి రాజీనామా చెయ్యడం తో ఉపఎన్నిక వొస్తుండటంతో నా నిజాయితీని పోరాట పటిమని గుర్తించి .బీజేపీ పార్టీ లోకి రమ్మని ఆహ్వానం పలికారని అన్నారు.ఆహ్వానని మన్నించి బీజేపీ పార్టీ లో చేరడం జరిగిందని పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉప్పల లింగస్వామి,కరంటోతు శ్రీనివాస్ నాయక్,కరంటోతు భిక్షపతి నాయక్,ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

మర్రికుంట వద్ద సాగర్ కెనాల్ పై బ్రిడ్జికి మోక్షం లేదా? మహాప్రభో

మనుషులు ఛస్తే తప్ప కొత్త బ్రిడ్జి నిర్మించరా?

సూర్యాపేట నుండి దూపాడ్ వరకు మంచి రోడ్, దూపాడ్ నుండి గరిడేపల్లి వరకు గుంతల రోడ్డ

హుజూర్నగర్ ఆగస్టు 29 వార్త మిర్రర్ ప్రతినిధి: సిపిఐ సూటి ప్రశ్నలు గరిడేపల్లి మండలం లోని మర్రికుంట గ్రామం వద్ద సాగర్ కాల్వ పై దశాబ్దాల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిదిలావస్థకు చేరి బ్రిడ్జి మీద మొత్తం గుంతలు ఏర్పడి, ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ప్రయాణికులు, ప్రయాణం చేస్తున్నారని వెంటనే కొత్త బ్రిడ్జి ని నిర్మించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ గరిడేపల్లి మండల కేంద్రం లో జరిగిన సిపిఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు నిత్యం వేలాది వాహనాలు ఈ బ్రిడ్జి పై నుండి వెళ్తాయని, ఆ నాడు నిర్మించినది కూడా ఇరుకు బ్రిడ్జి అని ఇప్పటి అవసరాలకు తగ్గట్టు గా ఆ బ్రిడ్జి లేదని పాలకులకు తెలుసునని, నిత్యం ఆ బ్రిడ్జి పై, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రయాణం చేస్తుంటారని, బ్రిడ్జి నిర్మించాలనే సోయి లేకపోవడం దారుణం అని ఆయన అన్నారు లంగాణ రాష్ట్రము ఏర్పాటు చేసుకొని తొమ్మిది సంవత్సరాలు అవుచున్నా, ప్రాంతాలపై వివక్షత నేటికీ తగ్గలేదని, సూర్యాపేట నుండి, దూపాడ్ వరకు మంత్రి జగదీశ్ రెడ్డి నియోజవర్గం ఎమ్మెల్యే సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్తాం మండల ప్రధాన కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు దూపాడు వరకు గుంతలు లేకుండా వున్నదని, అక్కడనుండి గరిడేపల్లి వరకు రోడ్ మొత్తం గుంతలు పడి ప్రయాణికులు, ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బంది పడుచున్నారని, వెంటనే ఈ రోడ్ ను కూడా ఆ రోడ్ మాదిరిగా మంచిగా చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, సిపిఐ గరిడేపల్లి గ్రామ సహాయ కార్యదర్శి ప్రతాని సైదులు, బొందయ్య, శేషయ్య, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లతో అందరికీ అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్

జిల్లాకు 54 వేల పెన్షన్లు మంజూరు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, వార్త మిర్రర్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లు ఇస్తూ వృద్ధులు, వికలాంగులు,వితంతువులకు అండగా నిలుస్తున్నారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాకు 54 వేల నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయని వాటిని వచ్చే నెల 2 వ తేదీ నుండి పంపిణీ చేయనున్నట్లు విద్యా శాఖ మంత్రి వెల్లడించారు. సోమవారం నాడు డిఆర్డిఏ పీడీ ప్రభాకర్ రావు తో కలిసి నూతన పెన్షన్ల కార్డులను మంత్రి ఆవిష్కరించారు.వృద్ధుల పెన్షన్ల ను 57 ఏళ్లకు తగ్గిస్తూ జారీ చేస్తున్న పెన్షన్లతో పాటు ఇతర వాటిని లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గలాలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు.జిల్లాకు నూతనంగా 54 వేల నూతన పెన్షన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

మునుగోడు. వార్త మిర్రర్ : సోమవారం నాడు మునుగోడు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ స్థానిక మండల తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి భూక్యా యాకూబ్ నాయక్ మరియు ఎస్సై డి.సతీష్ రెడ్డిలతో కలిసి ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ దేశ ప్రజలను సామాజికంగా ఐక్యం చేసిన ఘనత మన గణేష్ ఉత్సవాలదని అంత గొప్ప పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పర్యావరణాన్ని కాలుష్యం చేయడం సరికాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అందుకే మనందరం ఒకేసారి వివేకంతో ఆలోచించి పర్యావరణ పరిరక్షణ కోసం ఇకపై మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని ఈ సందర్భంగా తెలిపారు. మట్టి విగ్రహాల విశిష్టతపై అందర్నీ చైతన్యం చేసి రాబోయే తరాలకు కాలుష్య రాహితమైన పర్యావరణాన్ని కానుక ఇద్దామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ బొడ్డు నాగరాజుగౌడ్, దర్శనం వేణు కుమార్ ,కస్తూరి ఫౌండేషన్ సిబ్బంది ,స్థానిక మండల ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

1800మంది లబ్ధిదారులకు పెన్షన్ కార్డు అందించిన చిరుమర్తి లింగయ్య

రామన్నపేట వార్త మిర్రర్: రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు నూతనంగా మంజూరైన సుమారు 1800 మంది లబ్ధిదారులకు రామన్నపేట పట్టణ కేంద్రంలోని జె పి ఫంక్షన్ హాల్ లో పెన్షన్ కార్డులను సోమవారం నాడు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, పెన్షన్ కార్డు తీసుకునేవారు పాల్గొన్నారు

అసరుద్దీన్ ఓవైసీని కలిసిన జగిత్యాల మైనార్టీ నాయకులు

జగిత్యాల ఆగస్ట్ 29 వార్త మిర్రర్: మజ్లీస్ అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని ,ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని జగిత్యాల మజ్లిస్ నాయకులు కలిశారు. జగిత్యాలలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించగా వారు సానుకూలంగా స్పందించి అసదుద్దీన్ ఒవైసీ అధికారులతో ఫోన్లో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారు హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీని కలిసిన వారిలో జగిత్యాల అధ్యక్షులు యూసుఫ్ నదీం, మైనార్టీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ బారి తదితరులున్నారు

కాంగ్రెస్స్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా పందుల లింగస్వామి

మునుగోడు. వార్త మిర్రర్ : సెప్టెంబర్ 4 చలో ఢిల్లీ కార్యక్రమం ను విజయ వంతం చేయాలి తూర్పంటి రవి సోమవారం నాడు మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్స్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీనర్ తూర్పింటి రవి అధ్వర్యంలో సెప్టెంబర్ 4 చలో ఢిల్లీ వాల్ పోస్టర్లు విడుదల చేసి చలో ఢిల్లీ కార్యక్రమం ను విజయ వంతం చేయాలి అని కాంగ్రెస్స్ పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా పందుల లింగస్వామి ను నియమించడం జరిగింది.ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సోలిపురం సర్పంచ్ నకేరేకంటి యాదయ్య మునుగోడు మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ ,కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సునీల్ సులేమాన్ ,దుబ్బ విజయభాస్కర్, నిమ్మల నాగార్జున, దుబ్బ ప్రసాద్, పందుల దనేష్, తదితరులు పాల్గొన్నారు

ఎర్రగొర్ల భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్నగర్ ఆగస్టు 29 వార్త మిర్రర్ ప్రతినిధి: హుజూర్నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి సోమవారం నాడు గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంనికి చెందిన ఎర్రగొర్ల భాస్కర్ ఇటీవల మఠంపల్లి రోడ్డు ప్రమాదం లో మరణించినందున సైదిరెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి...వారికి ధైర్యము జెప్పి... స్వర్గీయఎర్రగొర్ల భాస్కర్ కి నివాళులు అర్పించి..వారి కుటుంబానికి తన ప్రగాఢసంతాపం తెలియజేసి..రైతు భీమా త్వరలోనే అందేతట్టు సాయం చేస్తామని..ఏ అపదవున్న తెలియజేస్తే వెంటానే ఆదుకుంటామని తెలియజేసారులి

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038